# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 10 జనవరి, 2026 | పేజీలు : 08


## ఖమ్మంలో 18న జరిగే భారీ బహిరంగ సభ




**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** సీపీఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో ఈనెల 18న జరిగే భారీ బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో వారు ఖమ్మంలో జరిగే సీపీఐ పార్టీ భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, ప్రజలు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమయ్య, నాయకులు నవీన్, రవి నాయక్, వీరు నాయక్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## రూ.300 కోట్లతో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ

# ఆ ఘనత కెసిఆర్‌దే

### మాజీ మంత్రి హరీష్‌రావు




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** కెసిఆర్ వ్యవసాయారంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దితే.. సిఎం రేవంత్‌రెడ్డి రెండెళ్ల పాలన వ్యవస్థను అస్తవ్యస్తమైందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. సిద్దిపేట నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో పామాయిల్ నూనే ఉత్పత్తిని ప్రారంభించిందన్నారు. కెసిఆర్ కలలను నేడు నిజమైన సందర్భంగా చాల ఆనందంగా ఉందన్నారు. రైతుల సంక్షేమానికి కెసిఆర్ పెద్దపీట వేసినట్లు హరీష్‌రావు వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా నర్మెట్ట అయిల్ ఫామ్ ఫ్యాక్టరీని మాజీ మంత్రి హరీష్‌రావు సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కరంటు 12గంటలు కూడ సక్రమంగా రావటం లేదన్నారు. కాంగ్రెస్ యూరియా కోసం యాప్‌లు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కాంగ్రెస్ రైతుల ఉసురు పోసుకుంటూ బిచ్చగాళ్లగా మారుస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి రెండు పంటలకు రైతుబంద్ ఎగ్గోట్టారన్నారు. వానకాలం పంట 600 కోట్ల బోనస్ పెండింగ్‌లో ఉందన్నారు. రెండేళ్లలో ఒక్క గజం కాళేశ్వరం కాల్వ తవ్వలేదని 5 కోట్లు ఖర్చు చేస్తే కాల్వల ద్వారా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందిచ్చవచ్చు అన్నారు. రేవంత్ రెడ్డి రైతులపై కక్ష గట్టి పనిచేస్తున్నారన్నారు. రేండేళ్లలో పంటల బీమ ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. హస్తం గురు కాస్త మొండి హస్తంగా మారిందన్నారు. కొంత మంది కాంగ్రెస్ నేతలు అయిల్ ఫామ్ మేమే చేసామని మొండి వాదన చేస్తున్నారన్నారు. 25 మార్చి 2021లో అయిల్‌ఫామ్ ఫ్యాక్టరీని పెట్టటానికి క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని , జూన్ 5, 2021న అశ్వరావుపేట నుండి అయిల్‌ఫామ్ మొక్కను తెచ్చి ఇక్కడ నాటామన్నారు. జిల్లాలో ఇప్పుడు 14075 ఎకరాల అయిల్‌ఫామ్‌తోట కొనసాగుతుందన్నారు. నర్మెట్టలో 65 ఎకరాల్లో 300 కోట్లతో 13 ఎప్రిల్ 2022 ఫ్యాక్టరీని శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 3500 గేలలకు క్రషింగ్ చేస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటకు గోదావరి జలాలు 40ఏండ్ల కల అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుతో జిల్లాలో 8వేల ఎకరాల నుండి 80 ఎకారాల్లో వరిసాగు విస్తీర్ణం కాళేశ్వరం ప్రాజెక్టు వల్లె పెరిగిందన్నారు. త్వరలోనే రిఫైనరీ ప్రారంభించాలని డిమాండ్ చేస్తునట్లు తెలిపారు. ప్రస్తుతం 600 మెట్రిక్ టన్నుల క్రూడయిల్ వస్తుందన్నారు. అశోక్‌నగర్‌లో వేలమంది పోలీసులతో సినిమా టాకీస్ ప్రారంభోత్సవానికి వెళ్తున్నారని. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ది ఉంటే సెంట్రల్ లైబ్రరీకి వెళ్లి నిరుద్యోగులకు ఇచ్చి హామీని నేరవేర్చాలన్నారు.

**సేవకు కులం. మతం ఉండదు– మాజీ మంత్రి హరీష్‌రావు**

సేవకు కులం, మతం ఉండదని. మంచి మనస్సు చాలని మాజీ ఎమ్మెల్సీ పారుక్‌హుస్సేన్ నిరూపించాని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. తన రాజకీయ ప్రస్తానం ఇక్కడి నుండి ప్రారంభం అయిందని మాజీ ఎమ్మెల్సీ ఫారుక్‌హుస్సేన్..మీ దీవేనలతో రాష్ట్ర స్థాయిలో రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా ఎన్నికైరని అందుకు ఈ ప్రాంత ప్రజలకు తన తల్లిదండ్రుల పేరిట సహాయ సహాకారం అందిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం కంచరిబజార్‌లో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ తన తల్లిదండ్రులు మహమూదాభాను, మహమ్మద్ హుస్సేన్‌ల పేరిట పేదలకు నిత్యవసర వస్తువులు, చీరలు, కుర్చీలు అందచేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ఫారుక్‌హుస్సేన్‌కు నిండునూరెళ్లు ఆరోగ్యంగా జీవించాలని అల్లాను వేడుకుంటున్నట్లు తెలిపారు. తనకు ఫారుక్ హుస్సేన్‌కు ఏంతో ఆత్మీయత ఉందన్నారు. ఆనంతరం మాజీ ఎంఎల్‌సి ఫారుక్‌హుస్సేన్‌ను మాజీ మంత్రి హరీష్‌రావు సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ నేతలు సంపత్‌రెడ్డి, రాజనర్సు.జంగిటి కనకరాజు, పాల సాయిరాం, తాడూరి సాయి, నాగరాజు, వినోద్ మోదాని, నాగరాజురెడ్డి, ఉప్పల శ్రీనివాస్, సికిందర్. కాశీనాథ్, జావేద్. లియాకత్,ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## రంగవల్లులతో కలెక్టరేట్‌లో

# సంక్రాంతి వేడుకలు



**ప్రజాపక్ష/జనగామ :** రంగవల్లులతో కలెక్టరేట్‌లో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. టిఎన్‌జిఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ రంగవల్లుల కార్యక్రమంలో వివిధ శాఖల నుండి మహిళ ఉద్యోగులు పాల్గొని ముగ్గులు వేశారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, డిసిపి రాజమహేంద్రనాయక్‌లు స్వయంగా ముగ్గులను పరిశీలించి ఉత్తమమైన వాటిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి టిఎన్‌జిఓ అధ్యక్షులు ఖాషా షరీఫ్ అధ్యక్షత వహించగా కలెక్టర్ మాట్లాడారు. అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొని సంక్రాంతి శోభ ఉట్టిపడేలా ముగ్గులు వేయడం అభినందనీయమన్నారు. జిల్లా అభివృద్ధిలో అన్ని శాఖల భాగస్వామ్యం ఉందని, అలాగే పండగలో కూడా అన్ని శాఖల భాగస్వామ్యం ఉండడం అభినందనీయమన్నారు. ఇతే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కలెక్టర్ సతీమని డాక్టర్ సయ్యద్ అమిన్ మాట్లాడుతూ సంక్రాతి పండుగ కలెక్టరేట్‌లో ఉంట్టిపడేలా కనిపించిందన్నారు. ఉద్యోగుల్లోనూ ఇంత ప్రతిభ ఉండడం అభినందనీయమన్నారు. డిసిపి రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ ప్రతి శాఖలో అమలవుతున్న సంక్షేమ పథకాలు తెలిసేలా ముగ్గులు వేయడం జరిగిందన్నారు. ప్రథమ బహుమతి విద్యుత్, పంచాయతీ రాజ్, మెడికల్ శాఖకు, ద్వితియ బహుమతి వ్యవసాయ, పోలీస్, జనగామ హాస్పటల్‌కు దక్కాయి. తృతియ బహుమతి రవాణ శాఖ, ఎంసిహెచ్, బిసి వేల్ఫేర్‌లకు దక్కాయి. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం డిఎజ్‌జిఓ క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, టిఎన్‌జిఓ ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఐనవోలు జాతరకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/ఐనవోలు/హనుమకొండ:** ఐనవోలు జాతరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లను పూర్తిచేసి జాతర విజయవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. హనుమకొండ జిల్లా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఈ నెల 13 నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఆలయం వద్ద చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాదాయ, పంచాయతీ రాజ్, మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, ఇతర శాఖల ఆధ్వర్యంలో ఇప్పటి వరకు చేసిన జాతర ఏర్పాట్లు, వాటి పురోగతి గురించి సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతర ఏర్పాట్లు సంబంధిత శాఖలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ముందుగా ఆలయానికి వచ్చిన జిల్లా కలెక్టర్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని కలెక్టర్ దర్శించుకున్నారు. అర్చకులు శేష వస్త్రాలను అందించి ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి కందుల సుధాకర్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో నర్మద, ఎస్సై శ్రీనివాస్, ఏఈలు రవికుమార్, సురేష్ కుమార్, ఆలయ ధర్మకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## యూరియా యాప్ పనితీరు భేష్

ప్రజాపక్షం/జనగామటౌన్: యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడే అవస్థలకు జనగామ జిల్లా యంత్రాంగం చెక్ పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్న నూతన యూరియా బుకింగ్ యాప్ పైలట్ ప్రాజెక్టుగా జనగామలో విజయవంతంగా నడుస్తోంది. ఈ విధానాన్ని అధ్యయనం చేసేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి (డీవీవో)నేతృత్వంలోని ప్రత్యేక బృందం శుక్రవారం జిల్లాలో పర్యటించింది.యూరియా అమ్మకాల కోసం రూపొందించిన ఈ యాప్ పనితీరును యాదాద్రి బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. జనగామ మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను సందర్శించి రైతులు స్లాట్ బుక్ చేసుకుంటున్న తీరు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు 7 వేల బస్తాల యూరియా సరఫరా జరుగుతోందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా వ్యవసాయ శాఖ సూచనల మేరకు యాప్ ద్వారా బుక్ చేసుకుని ఎరువులు పొందాలని కలెక్టర్ సూచించారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి

ప్రజాపక్షం/పాలకుర్తి: బమ్మెర గ్రామ అభివృద్ధితో పాటు పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ జిట్టబోయిన రమ్య ప్రశాంత్ అన్నారు.శుక్రవారం మండలంలోని బమ్మెర ఉన్నత పాఠశాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డిల సహకారంతో పాఠశాలలో మౌళిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాభిమాని రాపాక సత్యనారాయణ, పాఠశాల హెచ్ఎం మల్లారెడ్డి, ఉప సర్పంచ్ సురేష్, ఉపాధ్యాయ బృందం రాంమోహన్‌రావు, వెంకటేశ్వర్లు, నరసింహస్వామి, లావణ్య, పాల్గొన్నారు.

## చైనా మాంజా తెగి ప్రయాణికుడికి గాయాలు

ప్రజాపక్షం/బచ్చన్నపేట: చైనా మాంజా తెగి ప్రయాణికునికి గాయాలైన సంఘటన బచ్చన్నపేట నుంచి జనగామ వెళ్లే రహదారిలో శుక్రవారం మొండికుంట వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ మండలంలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన పిడుగు అయిలయ్య మొండికుంట వద్ద మామిడి తోటలో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న ప్రమాదవశాత్తు ఆయకు చైనా మాంజా వైర్ తెగి గొంతుకు గాయాలయ్యాయి. ప్రయాణికులు గమనించి చికిత్స నిమిత్తం బచ్చన్నపేట ఆసుపత్రికి తీసుకెళ్లారు. దీనిపై సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని మాదాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి వేడుకలతో పాటు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ సృజన్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనాలపై వెళ్లేటపుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సంప్రదాయబద్దంగా సంక్రాంతి పండుగ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పంజాల శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు నల్ల లలిత, పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు మరొక ముందడుగు పడింది.శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ కొత్తూరులో రూ.30 లక్షల వ్యయంతో, అలాగే 49వ డివిజన్ జూలైవాడ, రెవెన్యూ కాలనీల్లో రూ.1.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన కాలనీలకు ప్రాధాన్యత ఇస్తూ రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, పార్టీ నాయకులు, అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..**

హనుమకొండ: బాలసముద్రంలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 81 మంది లబ్ధిదారులకు రూ.25,86,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల ఆరోగ్యం విషయంలో అత్యంత బాధ్యతతో వ్యవహరిస్తూ అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వేగంగా పరిష్కారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అర్హత కలిగిన వారికీ సహాయం అందేలా చూస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# బిఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం



ప్రజాపక్షం/పరకాల : కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు, హామీల అమలు వైఫల్యంతో విసిగిపోయిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరుతున్నారని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు.శుక్రవారం దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్,బిజెపి నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలకు నిజమైన న్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు మోసపోతున్నారని,అందుకే నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, పార్టీలో చేరిన వారిని సముచితంగా గౌరవించి బాధ్యతలు అప్పగిస్తామని హామీ ఇచ్చారు.రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారిలో కూనాటి రామకృష్ణా రెడ్డి,భూపతి రమేష్,కానాల కిషన్ రావు,ముక్కెర సాంబయ్య,నల్ల సాంబయ్య,కొడకండ్ల కన్నెబోయిన ఓదెలు,నానెబోయిన అనిల్,ఒడుదుల మధుకర్,బిజెపి నాయుకులు నానబోయిన రాజయ్య తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/వెంకటాపూర్ : పాఠశాలలో పిఆర్ టియు టిఎస్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి తాళ్లపల్లి ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ సమాజంలో ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు అని పేద, బడుగు,బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్యను అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అదేవిధంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘాలు ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. అందులో పి ఆర్ టి యు టి ఎస్ సంఘం ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొంతల కమలాకర్, స్థానిక పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు టి రాధిక సోదర సంఘ బాధ్యులు జనగాం బాబురావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుందూరు సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చిట్టి బొమ్మల శ్రీనివాస్, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేమంగా గమ్యస్థానాలకు చేరడమే మనందరి లక్ష్యం

ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే మనందరి లక్ష్యంగా మార్చుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపు నిచ్చారు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకోని నగర ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలతో పాటు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం కోసం వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయి ర్యాలీ ప్రారంభించిన అనంతరం పోలీస్ కమిషనర్ సైతం అధికారులు,సిబ్బందితో కలసి హెల్మెట్లను ధరించి బైక్ ర్యాలీ పాల్గొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ మైదానం నుండి ప్రారంభమైన హన్మకొండ చౌరస్తా, ములుగు రోడ్, యం.జి.యం, పోచమ్మమైదానంలోని ఎస్.ఆర్ కళాశాల వరకు కొనసాగింది. అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్య మారిందని, ముఖ్యంగా ఈ ప్రమాదాలు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడమే కారణమవుతోందని. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమములో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, వరంగల్ ఏ.ఎస్పీ శుభం, ప్రభాకర్ రావు,శ్రీనివాస్,సురేష్‌కుమార్, ఏసిపి సత్యనారయణ,ప్రశాంత్ రెడ్డి, సురేంద్ర,నాగయ్య, పోలీస్ సిబ్బంది, స్థానిక యువత ఈ ర్యాలీ ఉత్సహంగా పాల్గొన్నారు.

# ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి



ప్రజాపక్షం/నడికూడ: హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలు సులభంగా, సమయానుకూలంగా అందుబాటులో ఉండాలనే ప్రజల సౌకర్యార్థం కోసం ఉద్దేశంతో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పుల్లూరు సునీల్ ను పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆధార్ కేంద్రం యజమాని పుల్లూరు సునీల్ కుటుంబ సభ్యులు,అధికారులు, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ప్రజాపక్షం/వెంకటాపూర్ : మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ .రాధిక ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులు డీ.ఈ.ఓ గా శ్రీజ, ప్రధానోపాధ్యాయులుగా వర్షిణి , ఉపాధ్యాయులుగా జయశ్రీ, అంజలి, హేమశ్రీ, అవంతిక, హారిక, రోహిణి, శ్రుతి, స్వాతి, అలేఖ్య, రంజిత్,గీతాంజలి, సాయిశ్రీ, పూజిత, అక్షయ, తేజశ్రీ, ప్రత్యూష రాకేష్, ఎల్లస్వామి,మారుతి పిడి గా ప్రణయ్, అటెండర్ గా శివసాయి వివిధ పాత్రలు చాలా అద్భుతంగా పోషించడం జరిగింది. స్వయం పరిపాలన దినోత్సవం సదర్భంగా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సహకారం, సమన్వయం, బాధ్యతాయుతమైన ప్రవర్తన, త్యాగం, సమయపాలన క్రమశిక్షణ వంటి ప్రజాస్వామ్య విలువలు అలవాడుతాయని హెడ్ మాస్టర్ రాధిక వివరించారు.స్వయం పరిపాలన దినోత్సవం తో భవిష్యత్తు ప్రజాస్వామ్యానికి పునాది అని అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఫరీనా బేగం సూచించారు.సీనియర్ ఉపాధ్యాయులు బాబూరావు మాట్లాడుతూ చిన్నారులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకొని భవిష్యత్తులో ఉన్నతమైన పదవులను అలంకరించి తల్లిదండ్రులకు,పాఠశాలకు, గ్రామానికి దేశానికి మంచి పేరు తీసుకు రావాలని అలాగే పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణతను సాధించాలని ఆశించారు. పాఠశాల ఉపాధ్యాయులు బాబూరావు, ఫిరోజ్,కిరణ్ కుమార్, మహేష్, అంబేద్కర్, కిషోర్, జ్యోత్స్న, నవీన్, పి. డి వేణు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగింది.

# హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ మౌనిక

ప్రజాపక్షం/వేలేరు : వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలో ఆడబిడ్డ జన్మిస్తే రూ.5016 ఇస్తానని చెప్పిన గ్రామసర్పంచ్ జక్కుల మౌనిక సంపత్ యాదవ్ గురువారం అదేగ్రామానికి చెందిన బట్టు అఖిల మనోజ్ దంపతులకు ఆడబిడ్డ జన్మించగా రూ,5016 అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని తూచాతప్పకుండా పాటిస్తానని తెలుపగా గ్రామంలో హామీని అమలు పరిచినందుకు లబ్దిదారులు అభినందనలు తెలియజేయడమేకాకుండా గ్రామస్తుల నుండి కూడా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి కార్యక్రమంలో ఉప సర్పంచ్ దయాకర్,వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని లయన్స్ క్లబ్ జఫర్‌గఢ్ ప్రెసిడెంట్ మామిడాల పూర్ణచందర్ అన్నారు.జఫర్‌గఢ్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ చేసారు.అలాగే మా ఇల్లు అనాధ ఆశ్రమంలో ఉన్న విద్యార్థులకు కూడా పుస్తకాలు అందజేసారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జఫర్‌గఢ్ ప్రెసిడెంట్ మామిడాల పూర్ణచందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం, లయన్స్ క్లబ్ సెక్రటరీ అంచూరి యుగంధర్, మధుసూదన్, కర్ణాకర్‌రెడ్డి, శివప్రసాద్, నరేష్, సంతోష్, వెంకటేశ్వర్లు, రాజు, శ్రవణ్‌కుమార్, మెరుగు రాజు, శ్రీకాంత్, సుభాష్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్‌తో ధన్వంతి భేటీ

**ప్రజాపక్షం/జనగామ:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్‌తో జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మి నారాయణ నాయక్ సమావేశం అయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి జిల్లా కాంగ్రెస్ కమిటి ఎన్నిక, మున్సిపల్ ఎన్నికలు, ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ అంశాలపై చర్చించినట్లు ధన్వంతి తెలిపారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా అధ్యక్షులను నటరాజణ్ ఆదేశించారన్నారు. డిసిసి కమిటిలో సమర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం, జిల్లా పార్టీని బలోపేదం చేయడం పై దృష్టి పెట్టాలని పేర్కొన్నట్లు ధన్వంతి తెలిపారు. ఈ నెల 20 నుండి 30 వరకు ప్రతి గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి కొత్త చట్టానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయించాలని సూచించారన్నారు.

# రంగవల్లులతో మెరిసిన కలెక్టరేట్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా కలెక్టరేట్‌లో టీఎన్‌జీవోల ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతిభింబిస్తూ వివిధ శాఖల ఉద్యోగులు వేసిన రంగవల్లులు విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ నాయక్ తమ సతీమణులతో కలిసి ముగ్గులను తిలకించి ఉద్యోగుల సృజనాత్మకతను అభినందించారు. ఇదే ఉత్సాహంతో జిల్లా అభివృద్ధిలో టీమ్ వర్క్‌తో పనిచేయాలని కలెక్టర్ కోరారు. చివరగా టీఎన్‌జీవో డైరీని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడా ప్రతిభను చాటేందుకు సిఎం కప్ వేదిక

**ప్రజాపక్షం/కొడకండ్ల:** గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు అద్భుత వేదికని కొడకండ్ల సర్పంచ్ దూలం మమతా సతీష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ రెండో ఎడిషన్ టార్చ్ ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహ్మద్ షన్న, ఏఎంసీ డైరక్టర్ బత్తుల వెంకన్న, వార్డు సభ్యులు మార్గం వంశీకృష్ణ, అందె అరుణ్ కుమార్, గ్రామ కార్యదర్శి మహేష్ కుమార్, నరసింహ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/జనగామ:** తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జనగామ జిల్లా నూతన కమిటిని శుక్రవారం ఎన్నికల అధికారి నారాయణరెడ్డి ప్రకటించారు. ఈ కమిటి 2026 నుండి 2029 వరకు ఉంటుందని ఆయన తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా ఇట్టబోయిన శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎండి మోసిన్ ముజతబ, ఉపాధ్యక్షులుగా కెవి రామానుజాచారీ, పబ్బతి రాజు, కొలిపాక సుమన్, ప్రధాన కార్యదర్శిగా వేముల కృష్ణమూర్తి, కోశాధికారిగా అనిల్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నమిండ్ల అనివేష్, ఎంఎ సకీర్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీగా మచ్చ యాకన్న,కె గాంధీని ఎన్నికైనట్లు ఎన్నిక అధికారి ఎన్ నారాయణరెడ్డి తెలిపారు.

# బిసిల రిజర్వేషన్లపై రాజకీయ పార్టీల దోబూచులాట



**ప్రజాపక్షం/హనుమకొండ:** బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు దోబూచులాడుతున్నాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ నక్కల గుట్టలోని హరిత కాకతీయ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని వచ్చినప్పుడల్లా అన్ని పార్టీల నాయకులకు 50 శాతం రిజర్వేషన్ సీలింగ్ గుర్తుకు వస్తోందని విమర్శించారు. బీసీలు మరింత ఉధృతంగా ఉద్యమించకపోతే తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కోర్టులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై విచారణ జరుగుతున్న సమయంలో మున్సిపల్ ఎన్నికలకు అంత తొందర ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం, ప్రతిపక్షాల వైఖరి ఏమిటో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. 2028లో బీసీయే ముఖ్యమంత్రి అవుతారని, లక్ష్యాన్ని సాధించేందుకు బీసీలంతా ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర బంద్ సందర్భంగా బీసీలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు సొల్తీ సారంగపాణి, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు కల్లూరి పవన్, బీసీ విద్యార్థి జిల్లా అధ్యక్షుడు బొమ్మ రంజిత్, యువజన జిల్లా అధ్యక్షుడు ఏకంభ్రం చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగు శివ, రాష్ట్ర మహిళా నాయకులు నాయిని సరస్వతి, పద్మజ, బగ్గి రాజు, సతీష్ ధారబోయిన తదితరులు పాల్గొన్నారు.

# కొండంత అండగా కల్యాణ లక్ష్మి పథకం



**ప్రజాపక్షం/ధర్మసాగర్/వేలేరు:** నియోజకవర్గంలో ఎలాంటి అవినీతి, అక్రమాలు లేకుండా ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో, వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ మండలానికి సంబందించిన 29మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 29లక్షల 03వేల 364రూపాయల విలువగల చెక్కులను, 22మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 09లక్షల 55వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. అలాగే వేలేరు మండలానికి సంబందించిన 16మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 16లక్షల 01వేల 856రూపాయల విలువగల చెక్కులను, 15మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 03లక్షల 21వేల 500రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హెచ్ కోమి, మండలపరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మీ ప్రసన్న,మండల వ్యవసాయ శాఖ అధికారి కవిత, ఆర్ ఐ సురేందర్,సర్పంచ్ లు బిల్ల యాదగిరి, బత్తుల శ్రీనివాస్,, మాలోతు అరుణ నాగరాజు, మాలోతు రాజు,మాజీ ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి



**ప్రజాపక్షం/కమలాపూర్:** సిఎం కప్ టార్చ్ కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండల కేంద్రంతో పాటు అంబాల, గూడూరు, శనిగరం గ్రామాల మీదుగా ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ... విద్యార్థులు సెల్‌ఫోన్లకు బానిసలు కాకుండా శారీరక దారుఢ్యం, మానిసక ఉల్లాసం కోసం క్రీడలలో పాల్గొనాలన్నారు. గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడలలో రాణించడానికి విద్యార్థులు కృషి చేయాలని ఆ లక్ష్యంతోనే మన సిఎం రేవంత్ రెడ్డి, క్రీడాశాఖ మంత్రి వాకాటి శ్రీహరి సిఎం కప్ టార్చ్ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, కమలాపూర్ ఎస్ఐ మధు, మండల విద్యాధికారి శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, గుండపు చరణ్ పటేల్, పోడేటి బిక్షపతి, డైరెక్టర్ జనగాని శివకృష్ణ, విష్ణుదాసు వంశీధర్ రావు, దూడ శ్రీకాంత్, శనిగరం రమేష్, పుల్ల శోభన్ బాబు, భాషబోయిన రమేష్, అబ్బరవీణ అనిల్, మనీష్, శివానందం, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని,అందుకు అనుగుణంగా ఎన్సీటీఈ నిబంధనలు,విద్యా హక్కు చట్టాలను సవరించాలని ఎస్టీయూ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమునూరి రాంబాబు డిమాండ్ చేశారు.

ఆల్ ఇండియా జాక్టో పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు అందరూ నల్ల బ్యాడ్జి ధరించి విధులకు హాజరయ్యి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక కుమార్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎస్టీయూ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమునూరి రాంబాబు,మండల ఆర్థిక కార్యదర్శి శ్రీధర్, ఉపాధ్యాయురాలు నీరజ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులు అందరూ ఉద్యోగంలో ఉండాలంటే టెట్ పాస్ కావాలని ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వటం ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని,ఇతర ఏ డిపార్ట్మెంట్ లో లేని విధంగా ఉపాధ్యాయులకు మాత్రమే పరీక్షలు పెట్టడం సరికాదని అన్నారు.20 సంవత్సరాలకు పైగా వృత్తిలో ఉండి, అపార అనుభవం ఉన్న ఉపాధ్యాయులు పదవీ విరమణకు దగ్గర అయిన వయసులో అర్హత పరీక్ష పాస్ కావాలని అనటం వారిని అవమానించటమే అవుతుందని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సుప్రీం కోర్టు తీర్పును సవాలు చేస్తూ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని,ఈ తీర్పుకు కారణం అయిన ఎన్సీటీఈ,ఆర్టీఈ నిబంధనలు సవరించాలని కోరారు.

# మద్యం కోసం విలేకరులు, ప్రజాప్రతినిధి దౌర్జన్యం: నలుగురి అరెస్ట్

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** వైన్స్ షాప్ సిబ్బందిని బెదిరించి దౌర్జన్యానికి పాల్పడిన ఇద్దరు విలేకరులు, ఓ ఉప సర్పంచ్ సహా నలుగురిని తరిగొప్పుల పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ తెలిపిన కథనం ప్రకారం మండల కేంద్రంలోని సత్య వైన్ షాప్‌లో కర్ణకంటి రాజేంద్ర ప్రసాద్, విజేత రిపోర్టర్ అనిల్ నాయక్, సాక్షి రిపోర్టర్ శ్రీకాంత్, ఉప సర్పంచ్ చిలువేరు మహేందర్ కలిసి ఈనెల 6వ తేదీన సిగ్నేచర్ మద్యం బాటిల్ కొనుగోలు చేశారని అందులో సగం తాగిన తర్వాత మిగతా సగంలో నీళ్లు కలిపి తిరిగి షాపునకు పంపారన్నారు. రాజేంద్రప్రసాద్ ఆ బాటిల్‌ను కౌంటర్ వద్దకు తీసుకెళ్లి మద్యం కల్తీగా ఉందంటూ గొడవకు దిగారు. కొత్త బాటిల్ ఇవ్వకపోతే రిపోర్టర్లతో చెప్పించి పేపర్లో తప్పుడు వార్తలు రాయిస్తానని బెదిరించి దౌర్జన్యంగా రూ.1560 విలువైన మరో బ్లెండర్ ప్రైడ్ బాటిల్‌ను తీసుకెళ్లాడు. గతంలోనూ రిపోర్టర్ అనిల్ నాయక్ మద్యం షాపు యజమానిని బెదిరించి ఉచితంగా బాటిళ్లు వసూలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. షాపుపై తప్పుడు వార్తలు రాసి వాటిని ఆపాలంటే ప్రెస్‌వారికి మద్యం ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినట్లు గుర్తించారు. యజమాని సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను జనగామ కోర్టులో జడ్జి ముందు హాజరుపరుచగా జడ్జి ఆదేశాల మేరకు నలుగురిని అరెస్ట్ చేసి జగామ సబ్ జైల్‌కు తరలించారు.

# కడియంను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోస్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా జేఏసీ చైర్మన్ టీఎన్‌జిఓస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు శాసనసభ్యులు కడియం శ్రీహరి, పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య లను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కడియం కావ్య పార్లమెంటులో జిల్లా సమస్యలను ప్రస్తావించిన సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికల రాజేష్ జిల్లా నేతలు రాజేష్ ఖన్నా, రాజేశ్వర్ రెడ్డి,పైడి రాజు, అనుప్, నవీన్, నిఖిల్,ఎర్ర ప్రగడ పాల్గొన్నారు.

# నేటి తరానికి ఆదర్శప్రాయులు పాడి మల్లారెడ్డి,చంద్రారెడ్డి

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** నేటి తరానికి పాడి మల్లారెడ్డి, పాడి చంద్రారెడ్డిలు ఆదర్శప్రాయులు అని సిపిఐ సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి తెలిపారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోనిఎల్లాపూర్ గ్రామంలో శుక్రవారం పాడి మల్లారెడ్డి, పాడి చంద్రారెడ్డిల 44వ వర్ధంతిని వారి కుమారులు పాడి రామకృష్ణారెడ్డి, పాడి మల్లారెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గోపరాజు భద్రయ్య జెండా ఆ విష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ సీనియర్ నాయకులు నే దునూరి రాజమౌళి హాజరై ముందుగా వారి స్తూపాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ హనుమకొండ తాలూకాలో పాడి మల్లారెడ్డి తాలూకా కార్యదర్శిగా దళితులకు పేద ప్రజలకు పోరంబోకు భూములు, బంజరు భూములను పోరాడి సాధించి పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, సిపిఐ గ్రామ కార్యదర్శి షేక్ బాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నేదునూరి సునీల్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాష బోయిన కుమారస్వామి, ఎర్ర ప్రకాష్, ఎల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దేవన బోయిన కుమారస్వామి బిఆర్ ఎస్ గ్రామ ప్రెసిడెంట్ దోమల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్వచర్ల. సుదర్శన్, పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సిఎం కప్ 2025 క్రీడా జ్యోతి ర్యాలీ

**ప్రజాపక్షం/జనగామటౌన్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న సిఎం కప్ 2025 క్రీడా పోటీల ప్రచారంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో క్రీడాజ్యోతి ర్యాలీని అట్టహాసంగా నిర్వహించారు.గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు క్రీడాకారులను అధిక సంఖ్యలో ప్రోత్సాహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చింది.ఇందులో భాగంగా పట్టణంలోని నెహ్రూపార్కు రోడ్డు వద్ద అదనపు కలెక్టర్, డీసీపీ, ఏసీపీలు ముఖ్య అతిధిగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారు.అనంతరం నెహ్రూపార్కు నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ ఉత్సాహంగా సాగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు, క్రీడాకారులు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు




ప్రజాపక్షం/మహదేవపూర్ : జయశంకర్ జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలర పాఠశాల విద్యార్థిని సల్వాల సంకీర్తన, బొమ్మాపూర్ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని రాళ్లబండి అంజలి ఎల్లా ఒలంపియాడ్ ఇంగ్లీష్ టెస్టులో ఉత్తమ ప్రతిభతో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి, ఆర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ ప్రతిభతో రాష్ట్ర స్థాయికి ఎంపికైన సల్వాల సంకీర్తన, ఉపాధ్యాయురాలు కవితను ప్రధానోపాధ్యాయుడు అనీల్ కుమార్, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర్, రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య,దేవేందర్ రెడ్డి, రాజయ్య, లచ్చయ్య, అనిల్, సమ్మయ్య ,షాజహాన్, అనిత, కిరణ్, కోటేశ్వర్ శ్రీనివాస్ అభినందించారు. అలాగే బొమ్మాపూర్ పాఠశాల విద్యార్థిని అంజలితో పాటు ఉపాధ్యాయుడు బాలరాజును ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయ బృందం అభినందించారు. జనవరి 24వ తేదీన హైదరాబాద్ లో జరిగే ఒలంపియాడ్ టెస్టులో పాల్గొననున్నట్లు తెలపారు

## పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

ప్రజాపక్షం/మహదేవపూర్ : మండలంలోని బెగ్లూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, సంక్రాంతి ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజు ఎన్ఎస్ఎస్ క్యాంప్

ప్రజాపక్షం/గూడూరు : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మట్టేవాడ గ్రామంలో గూడూరు ప్రభుత్వ కళాశాల విద్యార్థిని విద్యార్థుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపు4వ రోజుజరిగింది.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వీధులను శుభ్రం చేశారు.అధేవిధంగా మురికి కాలువలను శుభ్రం చేయడం జరిగింది. మహబూబాబాద్ ప్రభుత్వ బాలికల శాస్త్ర అధ్యాపకులు శ్రీకుమార్ ఈకార్యక్రమానికి హాజరై విద్యార్థులకు యోగ మెడిటేషన్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకుమార్ మాట్లాడుతూ రాబోయే కాలంలో వార్షిక పరీక్షలు ఉన్నందున ప్రతి విద్యార్థిని విద్యార్థులు తప్పకుండా ఉదయం సాయంత్రం మెడిటేషన్ ప్రాక్టీస్ చేసి పరీక్షల ఒత్తిడి నుండి బయటపడాలని అన్నారు. మంచి మార్కులు సాధించి కళాశాల గౌరవాన్ని పెంచాలని ఈసందర్భంగా సూచించారు. శ్రీధర్ సింగ్ అధ్యాపకులు అరవింద్, రమేష్, సతీష్, గీత ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు చిన్న మల్లు చిట్టిబాబు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన



ప్రజాపక్షం/భూపాలపల్లి : రవాణా అధికారి మహమ్మద్ సంధాని రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రహదారి భద్రతా నియమాలు, ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యత, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ వినియోగం అవసరం తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆర్టీఓ సంధాని మాట్లాడుతూ.. రహదారి ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని అయన విద్యార్థులకు తెలిపారు. అవగాహన కార్యక్రమం లో భాగంగా రహదారి భద్రత అంశంపై విద్యార్థులతో ముగ్గుల పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలు విద్యార్థుల్లో ర హదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడ్డాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో రవాణా శాఖ ఎంవిఐ సుందర్ లాల్, పరిపాలన అధికారి సాయిచంద్ర, పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న, పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడా ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు




ప్రజాపక్షం/మహదేవపూర్ : గ్రామీణ క్రీడాకారులను పోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వ మంత్రి కప్ క్రీడలు నిర్వహిస్తోందని జిల్లా గ్రాందాలయ చైర్మెన్ కోట రాజబాబు, సర్పంచ్ హసీనా బానో అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో క్రీడా జ్యోతి సమన్వయకర్త పోతుగంటి అర్జున్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల మైదానం నుండి శ్రీపాద చౌక్ వరకు ఉత్సాహంగా సాగిన ముఖ్యమంత్రి క్రీడా జోతి ర్యాలీలో అధికారులతో కలిసి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడల్లో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. క్రీడాకారులకు స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పి అన్ని విధాల వసతులు, ప్రోత్సాహకాలను కల్పిస్తుందని అన్నారు. అనంతరం క్రీడాజ్యోతి సమన్వయకర్త పోతుగంటి అర్జున్ మాట్లాడుతూ మండలంలో రెండు క్లస్టర్లుగా విభజించి నిర్వహించే క్రీడల్లో ఆసక్తి కలిగిన 16 సంవత్సరాలు పైబడిన క్రీడాకారులు తమ ఆధార్ కార్డు,వయసు నిర్ధారణ పత్రం, ఫోటోతో అధికార వెబ్‌సైట్లో నెల 9 నుండి 17 వరకు తమ పేర్లు నమోదు చేసుకోవాలని దీనికి గ్రామ కార్యదర్శిని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజ, కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తిరుమల సమ్మయ్య, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు వెకటేశ్వర్లు, తహసీల్దార్ రామారావు, పర్యవేక్షకుడు శ్రీధర్, మండల పంచాయితీ అధికారిణి భవాని, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం



ప్రజాపక్షం/తొర్రూరు : రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌జెండాను ఎగురవేస్తామని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్‌ల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.. రాహుల్‌గాంధీ, సిఎం రేవంత్‌రెడ్డిలపై విమర్శలు చేసే స్థాయి కెటిఆర్‌కు లేదన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేయని అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రెండేళ్లలో చేసిందన్నారు. కేటీఆర్, హరీశ్ రావు, దయాకర్‌రావులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీలోని వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటుకు రూ.15కోట్లను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మంజూరు చేయించిందన్నారు. ఝాన్సీరెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో వివిధ దందాలు ఆగిపోయాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు తొర్రూరు మున్సిపాలిటీలో 16వార్డుల్లో కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాపల బాపురెడ్డి, జినుగ సురేందర్‌రెడ్డి, గంజి విజయపాల్‌రెడ్డి, జక్కు మహబూబ్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, సర్పంచ్‌లు మైపాషా, రమేశ్, విద్యాసాగర్, అభిరాంనాయక్, సావిత్రి శ్రీనివాస్, విజయలింబ, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేశ్‌యాదవ్, నాయకులు చెవిటి సధాకర్, వెంకటాచారి, జలకం శ్రీనివాస్, గజానంద్, మిత్తింటి హరీశ్, దొంగరి శంకర్, అలువాల సోమయ్య, వెన్నెం సోమిరెడ్డి, వెలుగు మహేశ్వరి, ముద్దసాని సురేశ్, మధు, మనోహర్, బిజ్జాల అనిల్ పాల్గొన్నారు

## క్యాట్ ఒలంపియాడ్‌లో విద్యార్థులకు నగదు బహుమతి



ప్రజాపక్షం/తొర్రూరు : పట్టణ కేంద్రంలోని బీరప్పనగర్‌లో శ్రీనలంద పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో క్యాట్ ఒలంపియాడ్ రెండవ లెవల్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చినారని పాఠశాల ప్రిన్సిపాల్ పొలదుగుల రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్ట్ ఒలంపియాడ్‌లో శ్రీనలంద విద్యార్థులు ఏడవ తరగతికి చెందిన పి.హర్షిత గౌడ్, ఆరవ తరగతికి చెందిన కె.జైహిత్ సాయిరాం, కె.రుత్విక్, డి.స్ఫూర్తి, టి.సహస్రలు రూ.వెయ్యి నగదుతో పాటు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్ సాధించినట్లు తెలిపారు. వీరితో పాటు మరో పదకొండు మంది మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు సాధించారని తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి టాలెంట్ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జేడీపీసీ శివ కోటేశ్వర్‌రావు, అకాడమిక్ డీన్ డి.యాకన్న, సి ఇన్‌చార్జ్ శ్రీనివాస్, ప్రైమరీ కో ఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇన్‌చార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ శ్వేతారెడ్డి, ఒలంపియాడ్ ఇన్‌చార్జ్ శ్రీపాల్, సంహిత రాణి, సురేశ్, రాజేశ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ



ప్రజాపక్షం/గూడూరు : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఆ గ్రామ సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మాలునాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమే చేతులు మీదుగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగింది.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మహిళలకు నాణ్యమైన చీరలు అందించే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని అందులో భాగంగా గూడూరు మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకుడోత్ కోమ్మాలు నాయక్ మండల నాయకులు శ్రీపాల్‌రెడ్డి, సంపత్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన అవసరం

ప్రజాపక్షం/ తొర్రూరు : రోడ్డు ప్రమాదాలపై డ్రైవర్లు అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ధీరజ్‌కుమార్, సీఐ గణేశ్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని లయన్స్ భవన్‌లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆటో, ట్యాక్సీ, డీసీఎం వాహనాల డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ధీరజ్‌కుమార్, సీఐ గణేశ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతి వేగం ప్రాణాలకు ముప్పు అని చెప్పారు. హెల్మెట్, సీట్ బెల్టు తప్పనిసరిగా ఉపయోగించాలని, వాహనాలకు సంబంధించిన అనుమతి పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉపేందర్, లాయర్లు రామకృష్ణ, గౌస్, పోలీసు సిబ్బంది, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పాలక వర్గానికి ఘన సన్మానం

ప్రజాపక్షం/మహదేవపూర్ : మండలంలోని బెగ్లూర్ గ్రామపంచాయితీ నూతన పాలకవర్గానికి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు.అనంతరం రామూర్తి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పరిశుభ్రత,నీటి సౌకర్యం,గ్రామస్థుల ఆరోగ్యంతో పాటు విద్య పరంగా తోడ్పాటునందించడానికి నిరంతరం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రాజయ్య, ఉప సర్పంచ్ సదానంద చారి, వార్డు సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎం కప్ 2026 రెండో ఎడిషన్ క్రీడ టార్చ్ ర్యాలీ

ప్రజాపక్షం/గూడూరు : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో సిఎం కప్ 2026 రెండవ ఎడిషన్ క్రీడలకు సంబంధించిన క్రీడా టార్చ్ ర్యాలి శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పిఎస్ హైస్కూల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలి జరిగింది. ఈకార్యక్రమంలో మండల తాహసిల్దార్ నాగ భవాని పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గ్రామస్థాయి మండల స్థాయి డివిజన్ స్థాయి రాష్ట్ర స్థాయిలో అన్ని రకాల క్రీబలు నిర్వహించబోతుందని ఈ అవకాశాన్ని క్రీడాకారులు క్రీడాభిమానులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రీడల ద్వారా మంచి ఆరోగ్యానికి క్రీడల ద్వారా సాధ్యపడుతుందని ఆమె అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు గుర్తించి వారి ప్రతిభను వెలికి తీసి వారికి మెరుగైన శిక్షణ అందించి జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ఒక కార్యక్రమం దీని ద్వారా క్రీడలను ప్రోత్సహించి అత్లెట్ల సంఖ్యను పెంచి పతకాలను సాధించేలా పోత్సహించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాయువజన క్రీడా అధికారిజ్యోతి సిఐ జీడి సూర్యప్రకాష్ ఎస్సై గిరిధర్‌రెడ్డి మేజర్ సర్పంచ్ సునీత కోమ్మాలునాయక్ ప్రధానోపాధ్యాయులు సుజాత సత్యనారాయణ పిటిలు బిక్షపతి వెంకటేశ్వర్లు పుష్పనీలా పాల్గొన్నారు.

# ఎన్నికలపై ఉన్న దృష్టి పట్టణ ప్రజల సమస్యలపై లేకపాయె

ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి రమేష్



**ప్రజాపక్షం/నర్సంపేట:** మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోని పాలక పార్టీలు మున్సిపల్ ఎన్నికల ఓట్లు సీట్లు అధికారం కోసం మాత్రం ప్రత్యేక దృష్టి పెట్టి గెలవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమో పట్టణ ప్రజలు ఆలోచించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. డబ్బులు ఇతర ప్రలోభాలతో ఓట్ల కోసం వచ్చే అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ(యు) నర్సంపేట మున్సిపాలిటీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం బండారి మల్లేష్ అధ్యక్షతన నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భాంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పాలకుల విధానాలతో వ్యవసాయం దివాలా తీసి గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారని, ఈ గ్రామంలో పట్టణాల్లో జనాభా పెరిగిపోతుందని అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణ ప్రజలను ఆదుకోవడంలో పాలక పార్టీలు విఫలం అవుతున్నాయని, అందులో భాగంగా నర్సంపేట గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయిన వార్డుల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ప్రభుత్వ అసైన్డ్ స్థలాల్లో పేదలు దశాబ్దాల తరబడి నివాసముంటున్న రెగ్యులరైజ్ చేయకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇంటి నిర్మాణ అనుమతులు, ఇంటి నెంబర్లు కావాలంటే అనేక ఇబ్బందులు పెడుతున్నారని అండర్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షాలు పడితే చెరువులను తలపించేలా రోడ్లన్నీ జలమయంగా మారుతున్నాయని, వందల కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం కేటాయించి ఖర్చు చేస్తున్నామని చెప్పుతున్న ఆచరణలో అవి ఎవరి జేబులు నిండుతున్నాయో అందరికీ తెలిసిందే అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జరుగుతున్న వత్తాసు పలుకుతున్నారే తప్ప అడ్డుకునే పరిస్థితి లేదన్నారు. పైగా మాదన్నపేట నాగూర్లపల్లె, ముత్తోజిపేట, మహేశ్వరం, రాజపల్లె మరికొన్ని గ్రామాలను విలీనం చేసి ఆయా గ్రామాల ఉనికిని ప్రశ్నార్థకం చేశారని, గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తించకుండా చేసి ఆయా గ్రామాల ఉపాధిని కొల్లగొట్టారని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ విలువలు కలిగి నీతి నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే అభ్యర్థులను గెలిపించుకుంటే తప్ప అభివృద్ధికి బాటలు పడవని ఆ దిశలో ఎంసిపిఐ(యు) కృషి చేస్తున్నదని కలిసి వచ్చే వామపక్ష సామాజిక శక్తులతో కలిసి పని చేసేందుకు ప్రయత్నిస్తుందని, లేకపోతే ఒంటరిగానైనా పార్టీ ప్రభావం ఉన్న ప్రతి చోట పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, మాదన్నపేట మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య, పట్టణ నాయకులు వీర్ల రాజు, గడ్డం స్వరూప, పుట్టపాక సునీత, చామంతుల రతన్ ,పిట్టల యాకయ్య, గడ్డం పవన్, బెజ్జంకి రాజేష్, విజయ, రవి, రమేష్, సదానందం, పద్మ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సస్యరక్షణ పద్ధతితో అధిక దిగుబడులు



**ప్రజాపక్షం/రాయపర్తి:**సస్యరక్షణ పద్ధతిలో మొక్కజొన్నలో అధిక దిగుబడులు పొందవచ్చని ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి హోన్నప్ప అన్నారు. మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ వారి కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్ ఆధ్వర్యంలో మొక్కజొన్నలో రైతు క్షేత్ర పాఠశాల నిర్వహించారు. ఈ సందర్భంగా హోన్నప్ప మాట్లాడుతూ రైతులకు సమగ్ర సస్యరక్షణ అవసరం గురించి వివరించారు. విత్తన శుద్ధి ఎలా చేయాలో డెమో చూపించారు. రైతులు తప్పనిసరిగా సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలని, రసాయన పురుగు మందులను తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి ఉదయ్ శంకర్, మండల వ్యవసాయాధికారి వీరభద్రం, గ్రామ సర్పంచ్ మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ రవి, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయుల శిలాతోరణం అద్భుతం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**కాకతీయుల శిలాతోరణం అద్భుతమని హిమాచల్‌ప్రదేశ్ మంత్రి రోహిత్ ఠాగూర్ అన్నారు. ప్రసిద్ధిగాంచిన కాకతీయుల నాటి రాజధాని అయిన ఓరుగల్లు కోటలోని శిలాతోరణం అద్భుతమని కొనియాడిన హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ ఠాగూర్ శుక్రవారం సందర్శించారు. వారికి పర్యాటక శాఖ గైడ్ దేనబోయిన రవి యాదవ్ నాటి కాకతీయుల చరిత్రతో పాటు కళాఖండాలను ఒక్కొక్కటి చూపిచ్చుకుంటూ వారిని ఎంతో ముగ్ధుల్ని చేశాడు. వారి వెంట ఐఏఎస్ అధికారులు, వారి కుటుంబ సభ్యులు పోలీస్ సిబ్బందితో పాటు మిల్స్ కాలనీ సబ్ ఇన్స్‌స్పెక్టర్ నరేష్ పెద్ద యెత్తున వచ్చారు. మన రాష్ట్ర అధికారులు కూడా వారి వెంట వచ్చి సందర్శించారు. వారికి పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ ఖుష్‌మహాల్, ఏకశిలా కొండ స్వయంభు ఆలయంలోని ప్రత్యేకంగా శిలాతోరణాన్ని చూసి కళాఖండాలు అద్భుతమని ఆ శిల్పుల గొప్పతనాన్ని గుర్తు చేశారు. వారు వెంట తెచ్చుకున్న కెమెరాల్లో బంధించగా వెళ్ళారు. రాతి కోటపై ఉన్న సెంటీ టవర్‌పైకి వెళ్ళి ఎంతో అద్భుతంగా మెట్ల నిర్మాణం చేశారని వారు కొనియాడారు. కాకతీయుల గొప్ప చెరువులను కోటలను దేవాలయాలను నిర్మాణం చేసిన పాత్ర చాలా గొప్పదని వారన్నారు.

# బాధిత కుటుంబానికి పరుపాటి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గాడిపెల్లి పెంటయ్య రోడ్డు ప్రమాదంలో మరణించగా శుక్రవారం బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లేతాకుల మధుకర్‌రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్, గాడిపెల్లి రాములు, గబ్బేట కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి, సునీల్, రాజు, లింగాల శ్రీను, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ మెడికల్ కళాశాలలో విద్యార్థుల విశేష స్వర్ణోత్సవం



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**కాకతీయ మెడికల్ కాలేజి 1976 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు తమ విశిష్ట విద్యార్థుల విశేష స్వర్ణోత్సవం శుక్రవారం జరుపుకున్నారు. ఈ స్వర్ణోత్సవ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనానికి దేశ విదేశాల నుండి 1976 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు దాదాపు 65 మంది వచ్చారు. ఎంతో అనందోత్సహాల మధ్య సాగిన ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళానికి అమెరికా, సౌదీ అరేబియా, కువైట్‌ల నుండి దాదాపు పది మంది విద్యార్థులు వచ్చారు. వారే కాకుండా ఈ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు దేశం నలుమూలల నుండి ఎంతో ఉత్సాహంగా తమ పాత స్నేహితులను కలుసుకోవడానికి తరలి వచ్చారు. ఉదయమే తమకు ఎంతో ఉన్నతమైన విద్యను పవిత్రమైన ఉదాత్తమైన వృత్తిని ప్రసాదించిన కాకతీయ వైద్య కళాశాలను సందర్శించి అక్కడ ఎంతో సంతోషంగా తమ స్వర్ణోత్సవాలను ఉల్లాసంగా జరుపుకున్నారు. పాత తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కళాశాల ప్రాంగణమంతా కలియ తిరిగి తాము తిరిగిన స్థలాలను సందర్శిస్తూ ఆనందంగా గడిపారు. తమ పాత క్లాస్ రూమ్‌లలో కూర్చొని ఆనాటి ఊహా ప్రపంచంలో విహరించారు. కళాశాల ఆడిటోరియంలో సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఈ సమావేశంలో తమకు పాఠశాల చెప్పిన గురువులను సన్మానించుకున్నారు. ఈ సమావేశానికి కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రొఫెసర్ సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గురువులు డాక్టర్ సుధాకర్ రెడ్డి, డాక్టర్ పార్థ సారథి రెడ్డి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ దామోదర్ కాశీకర్ వచ్చి విద్యార్థులను సన్మానం స్వీకరించి వారిని ఆశీర్వదించారు. శనివారం లక్నవరం, రామప్ప ఆలయాన్ని సందర్శించనున్నారు. ఈలోగా తాము చదివి ప్రయోజకుమైన కాలేజీకి ఏదో ఒక మంచి చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని తన భుజ స్కంధాలపై వేసుకొని ముందుకు నడుపుతున్న డాక్టర్ అప్పాల సుధాకర్‌ను తమ తోటి సహచరులు అభినందించారు. అలాగే ఈ స్వర్ణోత్సవాల నిర్వహణలో ముఖ్య పాత్రలను పోషించిన డాక్టర్ సురేంద్రనాథ్, డాక్టర్ దుర్గా ప్రసాద్, డాక్టర్ అప్పాల చక్రధారి, డాక్టర్ రాజసిద్దార్థ, డాక్టర్ బందెల మోహన్, డాక్టర్ నరసింహారెడ్డి, తదితరులను తోటి సహచరులు అందరూ ప్రశంసించారు. కాకతి సావనీర్‌ను పునరుద్ధరించి చక్కగా కొత్తదనంతో ఆ సంపుటిని తీసుకొచ్చిన డాక్టర్ కర్రా రమేష్ రెడ్డిలకు, డాక్టర్ అమరేందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మాంటిసోరి హైస్కూల్‌లో సంక్రాంతి వేడుకలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని మాంటిసోరి హైస్కూల్‌లో హెడ్‌మాస్టర్ కొత్త మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి పండగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సాంప్రదాయ పద్ధతుల్లో సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులు భోగి మంటలు వెలిగించడం, రంగురంగుల ముగ్గుల వేయడం, పతంగులు ఎగురవేయడం ద్వారా పండగ వాతావరణాన్ని మరింత ఉల్లాసంగా మలిచారు. హరిదాసు వేషాధారణతో నిర్వహించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పతంగులు ఎగురవేస్తూ విద్యార్థులు ఆనందోత్సహాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ కొత్త మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి వంటి సాంప్రదాయ పండుగల ద్వారా భారతీయ సంస్కృతి, ఆచారాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. తమ మూలాలను గుర్తు చేసుకుంటు సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులదేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు డాక్టర్ ఆనంద రావు, తాటిపర్తి అంజన్‌రెడ్డి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయాలతో ముడిపడిన ఈ వేడుకలు విద్యార్థుల్లో సంస్కృతి పట్ల అవగాహనను మరింత పెంచాయి.

# పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించాలి

బికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు




**ప్రజాపక్షం/వరంగల్:** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించి డిఆర్ఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వీబీ జీ రామ్ జీ (గ్రామీణ) చట్టంతో కేంద్రం నిధులు 90 శాతం నుండి 60 శాతం తగ్గుతాయని, రాష్ట్రం నిధులు 10 శాతం నుండి 40 శాతానికి పెరుగుతాయని దీనితో రాష్ట్రాలపై పెను భారం పెరుగుతుందన్నారు. పేదలు ఎప్పుడు కోరిన పని కల్పించలనే హక్కు పోతుందని, గ్రామ సభలకు ఉన్న పూర్తి హక్కులు రద్దు అయిపోయి కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాంతాల్లోనే పనులు చేయాల్సి ఉంటుందని, దీనితో ఉపాధి కూలీలకు చిన్నసన్నకారు రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. వెంటనే ఈ చట్టం రద్దు చేసి పాత చట్టాన్ని అమలుపరచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ హామీలైన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, మహిళలకు నెలకు రూ. 2500, ఆసరా పింఛన్లు రూ.4 వేలకు పెంచి ఇవ్వాలని, పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కపల్లి రమేష్, అధ్యక్షురాలు సిలువేరు విజయ, గడ్డం సంతోష్, చిలువేరు రవి, అంకూస్ , పాలకుర్తి సారమ్మ, ఇస్లావత్ పూలమ్మ, ఎండి పర్వీన్, వినోద్, స్వరూప ,ఉపేంద్ర ,అంకూస్ ,స్రవంతి పాల్గొన్నారు.

# కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో అధికారుల ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/నెక్కొండ:**మండల స్పెషల్ ఆఫీసర్ అనురాధ, తహసీల్దారు వేముల రాజకుమార్, మండలాభివృద్ధి అధికారి లావణ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడులు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తరగతులను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులపై సమీక్ష నిర్వహిస్తూ, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా అవసరమైన సూచనలు చేశారు. అలాగే మిగతా తరగతుల విద్యార్థులతో సంభాషించి వారి విద్యా ప్రగతిని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూను పరిశీలించి, నాణ్యత, పోషక విలువలపై వివరాలు తెలుసుకున్నారు. వసతులపై పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నుండి సమాచారం సేకరించి, విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ బాలికల విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ ఆకస్మిక తనిఖీ నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం చర్ల అంకిరెడ్డిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్ర వారం ముందస్తుగా భోగి, సంక్రాంతి పండుగ సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు పాఠ శాల మైదానంలో రంగువల్లులతో నింపి పండుగ వాతావరణంను తీసుకొచ్చారు. పాఠ శాలలో భోగి మంటలు నిర్వహించి పతం గులు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కోనేటి సమ్మయ్య, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



సర్పంచ్ బర్మ రాజమల్లయ్య

**ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట :** బైరాన్‌పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆద ర్శంగా తీర్చిదిద్దినట్లు నూతన సర్పంచ్ బర్మ రాజమల్లయ్య, పాలకవర్గం సభ్యులు పేర్కొ న్నారు. శుక్రవారం బైరాన్‌పల్లి ఉన్నత పాఠ శాల, ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ఉపా ధ్యాయ బృందం, పాఠశాల ఎచ్ఎం మరియు ధూళిమిట్ట మండల ఎంఇవో మీనాంజనేయులు అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్, పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ, గ్రామం లోని పాఠశాలల అభివృద్ధికై కృషిచేస్తామని, అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అంది స్తామని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్దులు, తాజా వార్డు సభ్యులు, అంగ న్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ముందస్తు సంక్రాంతి వేడుకలు

**ప్రజాపక్షం/రాయపర్తి:** రాయపర్తి మండల కేంద్రంలోని బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగురంగుల ముగ్గులతో, గొబ్బెమ్మలతో, భోగి మంటలను వేసి ఉత్సాహంగా పాల్గొ న్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన గందుల సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లు అని అన్నారు. విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు వేణు, కళ్యాణ్ గౌడ్, ఉపాధ్యాయులు రాజు, సునీల్, శ్రీవాణి, చైతన్య, పద్మ, సుమలత, శైలజ పాల్గొన్నారు.

# వణికిస్తున్న చలి

**ప్రజాపక్షం/రేగోడ్:** రేగోడ్ మండలంలోని ఆయా గ్రామాల్లో చలి విపరీతంగా పెరగడంతో ప్రజలు సాయంత్రం ఐదు గంటలకే ఇంటికి చేరుకుంటున్నారు. పెరిగిన చలి తీవ్రతతో గజ గజ వణుకుతున్నామని ప్రజలు అంటున్నారు.

# ప్రజా గొంతుక 'ప్రజాపక్షం': హరీశ్‌రావు

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ ప్రతి సమస్యను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజల గొంతుక ప్రజాపక్షం దినపత్రిక అని మాజీమంత్రి సిద్దిపేట ఎంఎల్ఎ తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం సిద్ది పేట ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో 2026 ప్రజా పక్షం దినపత్రిక ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ మంత్రి ఎంఎల్ఎ హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపక్షం దినపత్రిక సామాన్య ప్రజల గొంతుకగా పనిచేస్తూ అనతి కాలంలోనే ప్రజాదరణ పొందిందన్నారు. నిజాలను నిర్భయంగా



రాస్తూ, అవినీతిని వెలికితీస్తున్న పత్రిక అన్నారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాధాకృష్ణశర్మ, మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, కాముని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లు,అధికారులు సమన్వయంతో పని చేయాలి

ఎంపిడిఒ మార్టిన్ లూథర్



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలం లోని పలు గ్రామాలకు చెందిన నూతన సర్పంచులను శుక్రవారం అర్బన్ మండల ఎంపిడిఒ మార్టిన్ లూథర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మండల అధి కారులతో కలిసి సమన్వయంతో గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకే కొత్త జాబ్ కార్డులు ఇస్తామని,పెన్షన్‌లు కొత్తగా సాంక్షన్ లేవని, 2022 నుండి కొత్త పెన్షన్‌లకు ఆప్షన్ రాలేదని, ఆప్షన్ రాగానే సాంక్షన్ చేస్తామని తెలి పారు. వృద్ధాప్య పెన్షన్ లబ్ధిదారుడు మరణించినట్లయి తేనే భార్యకు వృద్ధాప్య పెన్షన్ అర్హత ఉందని, మిగతా పెన్షన్‌దారులకు ఆప్షన్ లేదని తెలిపారు. కొత్త సర్పం చులు,ఉపసర్పంచులు, వార్డు మెంబర్‌లకు ప్రభుత్వం త్వరలోనే మూడు రోజుల శిక్షణను అందిస్తుందని శిక్ష ణను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావే శంలో ఎంపిఒ శోభ, సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి,సీని యర్ అసిస్టెంట్ శ్రీరాంరెడ్డి, మిషన్ భగీరథ ఎఇ నర్సింగా రావు,ఆయా గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యద ర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ఈ నెల 11 న ఉమ్మడి జిల్లా సదస్సు

బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

**ప్రజాపక్షం / నర్సంపేట :** కార్మికవర్గానికి గుదిబండగా మారిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని బిఆర్ టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. బిఆ ర్‌టియు జిల్లా కార్యవర్గ సమావేశం, హమాలి యూని యన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మి నారాయణ అధ్యక్ష తన గ్రీన్ రిసార్ట్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గోనె యువరాజు మాట్లాడుతూ కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే విధంగా 42 రకాల కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడులుగా తీసుకొచ్చి పార్లమెంట్‌లో బిల్లు పెట్టడాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల వారిగా రౌండ్ టేబుల్ సమావేశాలు, సద స్సులు నిర్వహించి కార్మిక వర్గాన్ని చైతన్య పరుస్తున్నా మని, ఈనెల 11న హనుమకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సును ఏర్పాటు చేస్తున్నామని పెద్ద ఎత్తున



కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్య దర్శి, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లలిత, సంధ్య, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దం సమ్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు వెల్పుల రాజు, హమాలి యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, నాయకులు అన్నం రాజు, గాండ్ల రాములు, యారా చంద్రమౌళి, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధి కార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య కందిలోని సంగారెడ్డి సెంట్రల్ జైలును ఆకస్మికంగా సంద ర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జైలులోని బ్యారక్‌లు ఖైదీల గదులు, వంటగది, బాత్రూంలు, నిల్వ గదులు తదితర విభాగాలను పరిశీలించారు. ఖైదీలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలు, భోజన నాణ్యత, ఆరోగ్య సౌకర్యాలు తదితర అంశా లపై అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని జైలు సూప రింటెండెంట్ కు సూచిం చారు. ఖైదీల కేసుల పరిష్కా రానికి ఉచిత న్యాయ సేవలు అందించేందుకు అవసర మైతే లీగల్ ఎయిడ్ ద్వారా ఉచిత న్యాయవాదులను నియ మిస్తామని ఖైదీలకు తెలియజేశారు. ఈ తనిఖీ సంద ర్భంగా ఖైదీలకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి పరిశీలించడంతో పాటు వాడే కూరగాయలు, బియ్యం, ఇతర సరుకులు నిల్వ గదులను కూడా తనిఖీ చేశారు. తనిఖీల్లో జైలు సూపరింటెండెంట్, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ పట్టణంలోని బిసి కాలనీకి చెందిన చొప్పరి రమేష్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 1లక్ష చెక్కును టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి శుక్రవారం అంద జేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద, బలహీన వర్గాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు సహాయాన్ని నేరుగా అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకతని తెలిపారు. అవసరమైన ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల, మహిపాల్‌రెడ్డి, మైనార్టీ నాయకులు మహ్మద్ అన్వర్, వార్డు సభ్యులు మహ్మద్ అమీర్, ముంద్రబోయిన శ్రీకాంత్, రాసమళ్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లాల క్రీడోత్సవాలు

**మద్దూరు/ధూళిమిట్ట:** ధూళిమిట్ట స్పోర్ట్స్ క్లబ్ 5వ వార్షికోత్సవం మరియు సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని ప్రతి ఏటా నిర్వహిస్తున్న కబడ్డీ, వాలీబాల్ క్రీడోత్సవాలు ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించనున్నట్లు ఓ ప్రకటనలో టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. ధూళిమిట్ట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ధూళిమిట్ట జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఈ నెల 11 నుండి 13 వరకు మూడురోజుల పాటు సిద్దిపేట, ఉమ్మడి వరంగల్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో పాటు మరికొన్ని ఆహ్వానిత అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్లు ధూళిమిట్ట స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు. ఈ క్రీడలతో పాటుగా సిద్దిపేట జిల్లా స్థాయి వరకే షటిల్ (డబుల్స్) టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు ఆసక్తిగల క్రీడాకారులు టీములను నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్లు: 7013542077, 9010257648 మరియు 9550028624, 9505853073 లను సంప్రదించాలని కోరారు.

# చదువుతోపాటు సాంస్కృతిక రంగాలలో రాణించాలి



**ప్రజాపక్షం / నర్సంపేట :** విద్యార్థినిలు చదువుతోపాటు సాంస్కృ తిక రంగాలలో కూడా రాణించాలని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వ ర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కళాశాలలో సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను తెలుపుతూ ముగ్గుల పోటీ నిర్వహించారు. డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలన్నారు. ముగ్గుల పోటీ లలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ట్రెజరర్ డాక్టర్ వనజ, కళాశాల ప్రిన్సిపల్ మోర్తాల రామ్ రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు రవీందర్, రాజ్ కుమార్, ప్రవీణ్, మధు, యాకేష్, సురేష్ లతో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు

# ప్రజా వ్యతిరేక చట్టాల రద్దుకు ఐక్య పోరాటం అవసరం

ప్రజాపక్షం/టేక్మాల్: ప్రజలకు ఇబ్బందికరంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు చట్టాలను రద్దు చేయించేందుకు ప్రజలందరూ కలిసికట్టుగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని సిఐటియు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేశం పిలుపునిచ్చారు. శుక్రవారం క్రవారం నిర్వహించిన జీపు జాత కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. లేబర్ కోడ్స్, బీబీ జీ రాంజీ చట్టం, జాతీయ విత్తన శుద్ధి సవరణ బిల్లు, విద్యుత్ సవరణ బిల్లులు పేద, బడుగు, బలహీన వర్గాలు, వ్యవసాయ కార్మికుల జీవనాధారాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. 2019లో అమలులో ఉన్న వేతన కోడ్లను సవరించి 2020లో తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ అసంఘటిత కార్మికుల హక్కులను హరించేవిగా ఉన్నాయని పేర్కొన్నారు. వీటిని సమిష్టిగా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టాన్ని నీరుగార్చే విధంగా వికసిత్ భారత్ జీ రాంజీ చట్టాన్ని తీసుకువచ్చారని ఆరో



పించారు. దేశంలో 90 శాతం మంది కూలీలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ ఉపాధి హామీ పథకంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. 100 రోజులు పని కల్పించి రోజుకు రూ.370 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటే, బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా జీ రాంజీ చట్టాన్ని తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ చట్టం రద్దు కోసం ఉపాధి కూలీలు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. విత్తన చట్టం రైతులకు వ్యతిరేకమని, 2024లో ఢిల్లీలో రైతుల ఉద్యమంతో ఈ చట్టాన్ని తాత్కాలికంగా నిలిపివేశారని గుర్తు చేశారు. అయితే 2025లో మళ్లీ సవరణలతో ఈ చట్టాన్ని తీసుకువచ్చి కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేలా మార్చారని తెలిపారు. ఈ చట్టం రద్దుకు రైతులు మరో సారి ఉద్యమానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే 2025లో తీసుకువచ్చిన విద్యుత్ సవరణ చట్టం రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉండాల్సిన అంశమని, కానీ కేంద్ర ప్రభుత్వం బలవంతంగా అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు. రైతుల బోరు బావుల వద్ద స్మార్ట్ మీటర్లు బిగిస్తే కరెంటు భారం పెరిగి వ్యవసాయం చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.ఈ నాలుగు ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయించాలంటే ప్రజలంతా ఐక్యంగా కలిసికట్టుగా పోరాటం చేయాల్సిందేనని మల్లేశం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేశం, సిఐటియు నాయకులు బసవరాజ్, నరసమ్మ, పెంటయ్య, లక్ష్మణ్, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

ప్రజాపక్షం/మనోహరాబాద్:మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామం వద్ద 44వ జాతీయ రహదారిపై శుక్రవారం కారు అతివేగంగా వచ్చి అదుపు తప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. తూప్రాన్ నుంచి మేడ్చల్ వైపు అతి వేగంగా వస్తున్న కారు కళ్ళకల్ గ్రామ సమీపంలోకి రాగానే డ్రైవర్ నిద్రలోకి జారుకోవడం వల్ల అదుపుతప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లింది. కారులో ఉన్న వ్యక్తి స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది.రోడ్డు ప్రయాణం చేస్తున్న సమయంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ అప్రమత్తంగా డ్రైవ్ చేయాలని పోలీసులు వాహనదారులకు సూచించారు.

## సంక్రాంతి అంటే సంబురాలు

ప్రజాపక్షం/హత్నూర:హత్నూర మండలంలోని శుక్రవారం నాడు నస్తీపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ ప్రమీల మాట్లాడుతూ సక్రాంతి సంబురాలు ఘనంగా రంగు రంగుల ముగ్గులు వేసి గాలిపటాలు ఎగుర వేసి భోగిమంటలు వెలిగించి విద్యార్థులతో కోలాటాలు వేయించి సంక్రాతి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్ ,వార్డు మెంబర్లు ప్రదానోపాధ్యాయులు ,లోకనాథ్, ఉపాధ్యాయులు ,నరేష్, వాలంటీర్, ప్రవళిక , శంకర్ ఎల్లమ్మ , దశరథ్, మౌనిక ,మమత, కళ్యాణ్ రాజ్, రేణ ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి ఎస్ఐ

ప్రజాపక్షం/రేగోడ్:మండల కేంద్రంలో ని వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని ఎస్సై పోచయ్య తెలిపారు శుక్రవారం మండలంలోని పోచారం ప్రధాన రహదారి పై వాహన దాకులకు ట్రాఫిక్ నిబంధనలు సూచించారు రోడ్డు భద్రత వారోత్సవాల్లో బాగా వాహనదారులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వాహనదారులు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ సహకారంతో... పేదలకు అండగా నిలుస్తాం

### సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



ప్రజాపక్షం/గజ్వేల్:మాజీ సిఎం కేసీఆర్, ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి సహకారంతో పేదలకు అండగా నిలుస్తామని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని అహ్మదీపూర్ లో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సర్పంచ్ ప్రభాకర్ తో కలిసి పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారం ఉన్నా లేకున్నా పేదల కష్ట సుఖాలలో భాగస్వాములు అవుతామని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే సీఎం సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి వంటి సంక్షేమ కార్యక్రమాలు వర్తింపజేస్తూ బిఆర్ఎస్ పక్షాన వారధిగా నిలుస్తామని తెలిపారు. పేద వర్గాలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ వర్తింపజేస్తుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఏ మాత్రం సరిపోవడం లేదని విమర్శించారు. పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంతో పాటు వారికి భరోసా కల్పిస్తేనే ప్రభుత్వంపై విలువ పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రమేష్ గౌడ్, అహ్మద్, నిజామొద్దీన్, ఆగయ్య, రజిత, మంజుల,ఎర్రరాజు, స్రవంతి వెంకటేష్, రాంలు, మహిపాల్ రెడ్డి, కుంట కిష్టారెడ్డి, బ్యాగరి స్వామి, రాములు గౌడ్, ముత్యం గౌడ్, శ్రీనివాస్, మంద నరేష్, మంద యాదగిరి, బీమా రమేష్, జగన్ గౌడ్, కర్నాకర్, కనకయ్య, నర్సింహారెడ్డి, మధు, సంజీవ రెడ్డి, గురుమూర్తి, కర్నాకర్ రెడ్డి, భవాని లింగం, ఎల్లయ్య, శ్రీనివాస్, సాకలి కిష్టయ్య, యాదయ్య, బుచ్చి రాంలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా బోర్లు, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



ప్రజాపక్షం/సంగారెడి: సంగారెడ్డి పట్టణంలోని 15వ వార్డులో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహకారంతో స్థానిక మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి ,విఠల్ సొంత నిదులతో చేపట్టిన ( 3) మూడు బోర్లు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఎమ్మెల్యే చింతాప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతాప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని అన్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం బోర్లు ,రవాణాసౌకర్యం మెరుగు పర్చేందుకు సీసీ రోడ్లు, ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సొంత నిధులతో వార్డులో అభివృద్ధి పనులు చేపట్టడంపై మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి , విఠల్ ను అభినందించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ప్రజల మౌళిక సదుపాయాలకు ఎల్లప్పుడు ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వార్డులోని పలు సమస్యలను వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి పూర్తి మద్దతు సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్ వెంకటేశ్వర్లు ఎస్.కె. రషీద్, జీవి శ్రీనివాస్, ఎర్రా కృష్ణయ్య, వడ్డేపల్లి, శ్రవణ్ కుమార్, కొత్తపల్లి నాని, జలందర్ , గొల్ల బాలరాజ్, పవన్ మామిడి చంద్రమల్లి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇవ్వండి

### బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అవినీతి ప్రభుత్వాలు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు

ప్రజాపక్షం /భూపాలపల్లి:గత 10 ఏళ్లు గా బిఆర్ఎస్ అవినీతి చేసిందని,మళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందరావు ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సంటర్లో బిజెపి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక స్వాగత సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొని మాట్లాడుతూ..రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.దేశంలో 12 సంవత్సరాలరాలుగా ఎలాంటి అవినీతికి తావులేకుండా దేశాన్ని మోడి పాలిస్తున్నారని అన్నారు.ఈ రోజు కేంద్ర నిధులతోనే గ్రామాలు మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాయని గుర్తుచేశారు.భూపాలపల్లికి నాలుగు లైన్ల హైవే రోడ్ల విస్తరణ జరుగుతుందని,బిజెపి ద్వారానే ఉమ్మడి వరంగల్ జిల్లా లో మామునూరు ఏయిర్ పోర్టు,కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రామప్ప టెంపుల్ అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వం బిజెపితో నరేంద్ర మోడి నాయకత్వంలో అభివృద్ధి జరిగిందన్నారు.రాష్ట్రంలో రెండు పార్టీల పాలనను ప్రజలు చూశారని,మీకు అందుతున్న వివిధ రకాల పథకాలు కేంద్రం నుండి సన్నా బియ్యం,సిసి రోడ్లు,వైకుంట ధామాలు,డంపింగ్ యార్డులు అనేక అభివృద్ధి పథకాలు కేంద్ర నిధులేనని అన్నారు.భూపాలపల్లి ప్రాంతం ఉద్యామాల గడ్డా అని ఈ ప్రాంత సింగరేణి కార్మికులు ఉన్నారని ఒక్క సారి ఆలోచించి భూపాలపల్లి చైర్మన్ గా బిజెపిని గెలిపిస్తే అన్ని విధాలుగా భూపాలపల్లి ని అభివృద్ధి చేసి చూపిస్తామని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి గెలిపొంచాలని రామచందర్ రావు కోరారు.

## ఆదర్శ గ్రామంగా పెద్దాపూర్

### వెల్దుర్తి తహసీల్దార్ శ్రీనివాస్



ప్రజాపక్షం/వెల్దుర్తి:జిల్లా కలెక్టర్ మెదక్ మరియు ఆర్డిఓ తూప్రాన్ ఆదేశాముల మేరకు వెల్దుర్తి మండలంలో ఆదర్శ గ్రామముగా పెద్దపూర్ ఎంపిక చేయడం చేయడం జరిగిందని వెల్దుర్తి తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారంఈరోజు తహసీల్దార్ సమక్షంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీయొక్క గ్రామములో ఏవైనా భూసమస్యలు ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకొనగలరని ఆయన సూచించడం జరిగినది. అనంతరం స్కూల్ మరియు అంగడివాడి స్కూల్ విజిట్ చేయడం జరిగినది స్కూల్ లో మధ్యాహ్నం భోజనం సరిగా ఉన్నదా లేదా అని తెలుసుకోవడం జరిగినది అని మరియు పాఠశాలలో చదువుచున్న విద్యార్థుల అందరికి బర్త్ సర్టిఫికెట్ లేనివారు అందరు మీసేవలో దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న వెంటనే బర్త్ సర్టిఫికెట్ వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామములో ఇంక ఏవైనా సమస్య ఉన్న మాధ్యదృష్టికి తీసుకరావలెను అని ఆయన సూచించారు మీ గ్రామమునకు ప్రతి శుక్రవారం రోజున రావడం జరుగుతుంది. మండలములో గల 10వ తరగతి విద్యార్థులు అందరు కులం ఆదాయం నివాసం ధ్రువ పత్రముల గురించి మీసేవలో అర్జీచేసుకొనవలెను వెంటనే ధ్రువపత్రములు జారీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు సర్పంచ్ రంగారెడ్డి, ఆర్ఐ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తునికి నల్ల పోచమ్మ హుండీ ఆదాయం 5 లక్షల, 45 వేలు



ప్రజాపక్షం/కౌడిపల్లి:మండల పరిధిలోని తునికి శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం హుండీ ఆదాయం రూ 5 లక్షల,45 వేల,476 రూపాయలు వచ్చినట్లు ఈఓ రంగారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయం వద్ద శుక్రవారం ఈవో రంగారావు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నాలుగు నెలల 20 రోజుల కు సంబంధించి అధికారులు, పోలీసులు, శ్రీ శివ కేశవ స్వచ్ఛంద సేవా సంస్థ ఉప్పల్, భక్తుల సమక్షంలో హుండీ ఆదాయన్ని లెక్కించాగా. రూ.5 లక్షల, 45 వేల, 476 రూపాయలు ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఆదాయాన్ని దేవాదయ శాఖ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూచన్ పల్లి ఈవో శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయగౌడ్, ఏఎస్ఐ మల్లయ్య, గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది రాజు, అశోక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలపై ఫిర్యాదుకు చివరి జనవరి 20 తేదీ

ప్రజాపక్షం/సంగారెడి:ఉమ్మడి జిల్లాలోని అక్షర్‌చిట్ ఫండ్‌ప్రైవేట్ లిమిటెడ్, విజయలక్ష్మి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్,కనకదుర్గ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, భవిత శ్రీ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, ఈ నాలుగు కంపెనీలకు చెందిన చాలా మంది సభ్యుల నుంచి వచ్చే పిర్యాదులు బకాయిలపై ఫిర్యాదుకు చివరితేదీ ఈ నెల 20 వరకు ఉంటుందని ఉమ్మడి మెదక్ జిల్లా డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ అధికారి ఐవల్లి సుబ్బలక్ష్మి తెలిపారు. సంగారెడ్డి జిల్లా కందిలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలోని చిట్ ఫండ్ విభాగంలో దరఖాస్తులను తీసుకుంటామని గురువారం సాయంత్రం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ ,ఇన్స్పెక్టర్, జనరల్ ,రిజిస్ట్రేషన్ ,స్టాంపుల శాఖ ,హైదరాబాద్ ఉత్తర్వుల ననుసరించి ఈ నాలుగు చిట్ ఫండ్ కంపెనీల నుంచి ఏమైనా బకాయిలు రావాల్సి ఉంటే జనవరి 20 లోగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని వీరు తెలిపారు.

## సిఎం రేవంత్‌రెడ్డి క్రీడా కప్ ర్యాలీ




**ప్రజాపక్షం/హత్నూర:**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ క్రీడలను ప్రారంభోత్స ర్యాలీగా స్కూల్ పిల్లలతోటి శుక్రవారం నాడు హత్నూర బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో సీఎం కప్ ర్యాలీగా హత్నూర గ్రామంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హత్నూర గ్రామ సర్పంచ్ నల్లోల ఎల్లయ్య హాజరైయారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకోవలని తమ ప్రతిబను చాటాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెక్క మానస, రవీందర్ ,గౌడ్, వార్డు సభ్యులు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొన్నె గ్రామంలో వైభవంగా శత చండీయాగం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల పరిధిలోని కొన్నె గ్రామంలో శత చండీయాగ మహోత్సవం అత్యంత భక్తి శ్రద్రలతో వైభవంగా నిర్వహించబడింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కొన్నె గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు వేడుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మ ణ్, వార్డు సభ్యులు సునీత, లక్ష్మి , ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించాలి సర్పంచ్

**ప్రజాపక్షం/రేగోడ్:** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలని చౌదర్పల్లి సర్పంచ్ సురేందర్ అన్నారు శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరిచుకొని పాఠశాల ఉపాధ్యాయురాలు సుసన్న సొంత డబ్బులతో విద్యార్థులకు నూతన వస్త్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సుశీల సంతోష్ కుమార్ పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/కమలాపూర్:**కమలాపూర్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకోని పాఠశాల ఆవరణలో ముగ్గల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ బహుమతుల కోసం ఆర్థిక సహాయం అందించిన వార్డు మెంబర్ రామ్‌శెట్టి రాజయ్యకు అభినందనలు తెలిపారు. ప్రబంధకారిని దోమకుంట్ల ఓంప్రకాష్, జనగాని కుమారస్వామి, కొండ మొగిలి గెలిచిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. కాగా ఇట్టి పోటీలను విజయవంతం చేసిన వారికి పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల స్వరూపరాణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో

# కీలక పాత్ర పోషిస్తున్న 'ప్రజాపక్షం'

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజల పక్షాన నిలబడి అక్షర సమరం చేస్తూ ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రజాపక్షం దినపత్రిక దినదినం ప్రవర్తమానంగా ఎదగాలని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో 2026 ప్రజాపక్షం నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపక్షం దినపత్రిక ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా నిలబడుతూ అనునిత్యం అక్షర సమరం చేస్తూ అనతికాలంలోనే ప్రజల ఆదరాభిమానాలు



చురగొంటూ ముందుకు సాగుతున్న ప్రజాపక్షం దినపత్రిక మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మహేందర్‌రెడ్డి, కబడ్డి అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రావు, దాసన్నగూడెం సర్పంచ్ క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పేద విధ్యార్థులకు ఉలెన్ బ్లాంకెట్‌ల పంపిణీ

**ప్రజాపక్షం/ సంగారెడ్డి:** ప్రభుత్వ వసతి గృహాలలో ఉండే పేద విద్యార్థులకు సేవ చేయాలని మంచి ఉద్దేశంతో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు టీ అఖిలేష్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ తీర్పునాయక్ ఆద్వర్యంలో ఉలెన్ బ్లాంకెట్ పంపిణి కార్యక్రమం సమీకృత బాలుర వసతి గృహం సంగారెడ్డి నందు శుక్రారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంల ఉన్నత స్థాయి శిఖరాలను ఆదిరోహించాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు ఈ విధంగా సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ ఉలెన్ బాంకెట్లను సత్య డెవిస్ ఫార్మ సూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ,గడ్డపో



తారం జనరల్ మేనేజర్ ఏ నాగేశ్వరరావు, సహకారంతో పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు సహాయ సాంఘీక సంక్షేమాధికారి బి. శంకర్ వసతి గృహ సంక్షేమ అదికారులు ,సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఇడబ్లూఎస్ రిజర్వేషన్ల ఆదాయ పరిమితిని పెంచాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** ఈడబ్లూఎస్ రిజర్వేషన్ల ఆదాయ పరిమితిని పెంచాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ అన్నారు.శుక్రవారం జఫర్‌గడ్ ఆర్యవైశ్య సంఘం హాల్‌లో ఓసీ గర్జన మహాసభకు సంబందించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు అంచూరి యుగందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంఓ ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్థికంగా వెనకబడిన అగ్రవర్ణాల రిజర్వేషన్ల ఆదాయ పరిమితి రూ.8లక్షల మాత్రమే ఉందని, దీనిని రూ.15 లక్షల వరకు పెంచాలని, ఈడబ్లూఎస్ సర్టిఫికెట్ కాలపరిమితిని 1 సంవత్సరం నుండి 5 సంవత్సరాలకు పెంచాలని, ఓసీ సంక్షేమం కోసం ప్రత్యేక కమీషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఈ నెల 11న హన్మకొండలోని ఆర్ట్స్ కాలేజీలో నిర్వహిస్తున్న ఓసీ గర్జన మహాసభకు అందరు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్‌కు కానిపర్తి క్రీడాకారులు ఎంపిక



**ప్రజాపక్షం/కమలాపూర్:**కమలాపూర్ మండలంలోని కానిపర్తి గ్రామానికి చెందిన సందెల అజయ్, కథర్ల గణేష్, పొలబోయిన వికాస్, కన్నెబోయిన సిద్ధార్థ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటి ఛాంపియన్ షిప్ కి ఎంపికైనట్లు కాకతీయ యూనివర్సిటి ఫిజికల్ డైరెక్టర్ పి. మధు ఒక ప్రకటనలో తెలిపారు. అదే గ్రామానికి చెందిన సీనియర్ ప్లేయర్, కోచ్ దాసరి రమేష్ ప్రథమ పుత్రుడు రాజు, జేఎన్‌టియూ హైదరాబాద్ యూనివర్సిటికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. వీరు ఈనెల చెన్నైలో 1417వరకు జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఒకే గ్రామం నుండి ఐదుగురు క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవడం పట్ల క్రీడాకారులు రమేష్, కుమార్, శ్రీనివాస్, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పిఎం ఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం/హత్నూర :**హత్నూర మండలంలోని శుక్రవారం నాడు దౌల్తాబాద్ గ్రామానికి చెందిన పల్లిముల ఎల్లమ్మ ,నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి సహకారంతో హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అజీజ్ మాట్లాడుతూ దౌల్తాబాద్ గ్రామానికి చెందిన పిల్లముల ఎల్లమ్మ కు సీఎం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన మొత్తం రూ. 60వేలు విలువైన చెక్కును పంఫిణి చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో సీఎం సహాయం మాకు నిజమైన భరోసాగా నిలిచిందన్నారు. వైద్య ఖర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న మా కుటుంబానికి ఇది ఆశాకిరణంగా మారిందన్నా. ఈ సహకారం అందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి నర్సాపూర్, ఇన్చార్జీ ఆవుల రాజిరెడ్డికి మేము ఋణపడి ఉంటామని లబ్దిదారులు అన్నారు. అలాగే ఎల్లప్పుడు మా సమస్యలనుపట్టించుకుని సీఎంఆర్ ఎఫ్ సహయం చేసిన ఎండి అజీజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామాన్ని అన్ని రంగాలలో అబివృద్ధి చేయడమే లక్ష్యం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** గూడూరు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప పుల్లయ్య అన్నారు. శుక్రవారం గ్రామంలో నూతనంగా నిర్మించే పశువుల కొట్టం నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డిల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. గ్రామంలో మౌళిక వసతుల కల్పన కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కళ్యాణ్, ఏపీవో మంజుల, టీఏ రజనీ, రైతులు పాల్గొన్నారు

## గజ్వేల్ రూరల్ సిఐగా రవిరాజు బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/గజ్వేల్:**గజ్వేల్ రూరల్ సిఐగా రవిరాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం గౌరారం సిఐ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా తమ సిబ్బందిని ప్రజల పోలీసులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం కాగా, సంఘవిద్రోహశక్తులపై నిరంతరం నిఘా కొనసాగించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా గంజాయి, డ్రగ్స్ సరఫరా తదితర వాటిని సహించేది లేదని హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్‌కు ఎంపికైన మాధాపురం విద్యార్థి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఎల్టా ఆధ్వర్యంలో జరిగిన ఇంగ్లీష్ ఒలంపియాడ్ జిల్లాస్థాయి పోటీలలో మండలంలోని మాధాపురం ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ధరావత్ రిత్విక్ ప్రథమ బహుమతిని పొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. దీంతో రిత్విక్‌ను హెచ్ఎం జ్ఞాపిక దృవపత్రం అందజేసి అభినందించారు. దీంతో రిత్విక్‌కు, మార్గదర్శక ఉపాధ్యాయుడు సలాది సత్తయ్యకు హెచ్ఎం అభినందనలు తెలిపారు. దీంతో వారిని ఏఏసీపీ చైర్మన్ వసంత, ఉపాధ్యాయులు మాధవి, శివలింగం, సోమరాజు, అశోక్, బైరి అశోక్, వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## రేగోడ్ గ్రామాన్ని ఆదర్శంగా మారుస్తాం

### సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా

**ప్రజాపక్షం/రేగోడ్:** గ్రామాల అభివృద్ధి లో పాటు ప్రజలు సహకరిస్తే ఆదర్శంగా మారుస్తామని మండల సర్పంచల ఫోరం అధ్యక్షురాలు పర్వీన్ సుల్తానా అన్నారు శుక్రవారం శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా రేగోడ్ లోని పలు కాలనీలలో వైద్య సిబ్బందితో కలిసి పరిశీలించారు నీటి నిల్వలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు వ్యాపించేయని ప్రజలకు సూచించారు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్వైజర్ ఈశ్వర్ గౌడ్ వట్టిపల్లి మార్కెట్ ఫాజల్ ఉపర్ సర్పంచ్ ధనలక్ష్మ మాజీ కోఆప్షన్ చోటు మియా తదితరులు పాల్గొన్నారు

## చైనా మాంజాను అమ్మవద్దు..... కొనవద్దు



**ప్రజాపక్షం/హత్నూర:** చైనా మాంజాను అమ్మవద్దు..... కొనవద్దు...ప్రాణాల మీదకి తెచ్చు కోవద్దు అని హత్నూర ఎస్.ఐ శ్రీదర్ రెడ్డి ఆదేశించారు. హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో మహమ్మద్ వాజీర్ అనే వ్యక్తి చైనా మాంజాను అమ్ముతున్నాడని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు వెళ్లి అతని యొక్క షాప్‌ని చెక్ చేయగా అందులో 19 మాంజా బాబిన్ లు నైలాన్ సింథటిక్ చైనా మంజావి ఉండగా పంచుల సమక్షంలో సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకుని వచ్చి కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీదర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దయచేసి వ్యాపారస్తులను ,మండల ప్రజలకు మనవి ఏమనగా ఏవరు కూడా చైనా మాంజాను అమ్మవద్దు... కొనవద్దు .. . ప్రాణాల మీదికి తెచ్చుకోవలదని అని పోలీసు వారు విజ్ఞప్తి చేశారు.